

# పుట్టిన గడ్డకు సేవ చేసే భాగ్యం

### బడుల పటిష్టతకు చర్యలు

### పుట్టి పెరిగిన గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** పుట్టి పెరిగిన గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం నా యొక్క బాధ్యతగా భావిస్తున్నానని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి తిరుమలగిరి ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 24 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08



# చిరుత కలకలం లేగదూడ హతం

### పాదముద్రల గుర్తింపు

### పొలాల్లోకి వెళ్లేందుకు రైతుల జంకు

### అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల సూచన






**నిర్మల్, అక్షిత బ్యూరో :** చిరుత కలకలం.. లేగ దూడపై దాడి చేసి హత మార్చింది. నిర్మల్ జిల్లా తానూర్ మండలం బెంబర్ గ్రామ శివారులో చిరుతపులి సంచారం రైతులు, గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళనకు దారితీస్తోంది. గత రెండు రోజులుగా గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల పరిసరాల్లో చిరుత సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. తాజాగా రైతు సాయినాథ్‌కు చెందిన లేగదూడపై చిరుత దాడి చేయడంతో అది అక్కడికక్కడే మృతి చెందింది. లేగదూడపై చిరుత దాడి చేసిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిసర ..మిగతా 2లో

# సజావుగా గణేష్ నిమజ్జనాలు

### నిమజ్జనాలకు పటిష్ట చర్యలు

### ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు

### మంత్రి పొన్నం



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** వినాయక నిమజ్జనం సజావుగా సాగేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వపరంగా అన్ని పటిష్టమైన చర్యలు తీసుకున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో గణేశ్ నిమజ్జనానికి ముందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ..మిగతా 2లో

# 13 ఏళ్ల నిరీక్షణకు తెర

### తొగర్‌పల్లిలో 93 మంది భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి స్థలాల పట్టాలు



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** సొంతింటి స్థలం కోసం 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్న తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోయిన కుటుంబాల నిరీక్షణకు తెరపడింది. తొగర్‌పల్లి సర్వే నంబరు 418లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు. ఇందులో తొగర్‌పల్లి గ్రామానికి చెందిన 72 మంది ..మిగతా 2లో

# ప్రతి పేదింటికి ఇల్లు

### ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

### మంత్రి పొంగులేటి



**భద్రాచలం, అక్షిత న్యూస్:** పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ..మిగతా 2లో

## సజావుగా గణేష్ నిమజ్జనాలు



**మొదటి పేజీ తరువాయి...**

తదితరులతో కలిసి పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం అన్ని జిల్లాల్లో జరుగుతున్న గణేష్ నిమజ్జనాలతో పాటు, ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న నిమజ్జనోత్సవాలకు కూడా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిమజ్జనోత్సవాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.

వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించి కూడా ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించిందని, మండపాలకు ఉచిత విద్యుత్ వంటి సౌకర్యాలను కల్పించినట్లు మంత్రి వివరించారు. భక్తులు నిమజ్జనోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి అపశ్రుతులకు తావులేకుండా సహకరించాలని కోరారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## 13 ఏళ్ల నిరీక్షణకు తెర

**మొదటి పేజీ తరువాయి...**

అలియాబాద్‌కు చెందిన 21 మంది ఉన్నారు. 2011లో ఇంటి స్థలాల కేటాయింపు ప్రక్రియ చేపట్టినప్పటికీ అనంతర పరిణామాలతో లబ్ధిదారులకు స్థలాల స్వాధీనం లభించకపోవడంతో సమస్య ఏళ్ల తరబడి కొనసాగింది. ఈ సమస్యను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు గత ఏడాది రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంత్రి సూచనల మేరకు అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇంటి స్థలాల కేటాయింపుపై కొనసాగుతున్న ఆంక్షల నేపథ్యంలో జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు తొగర్‌పల్లి లబ్ధిదారులకు స్థలాల కేటాయింపునకు జీవో విడుదలైందని నాయకులు తెలిపారు. అనంతరం నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, కొండాపూర్, అలియాబాద్ గ్రామాల సర్పంచులు, కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదింటికి ఇల్లు

**మొదటి పేజీ తరువాయి...**



అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం భద్రాచలం అంబ సత్రం మార్గంలోని కాలనీలో లబ్ధిదారు మామిడి మౌనిక నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే లబ్ధిదారు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించి వారి జీవితాల్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ మూడో విడతలో, అవసరమైతే నాలుగో విడతలోనూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన గడ్డకు సేవ చేసే భాగ్యం

**మొదటి పేజీ తరువాయి...**



మండలం తాటిపాములలో రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో జెడ్పీ హైస్కూల్ బలోపేతం పనులకు, రూ.2 కోట్ల జెన్ కో నిధులతో ప్రైమరీ స్కూల్ బలోపేతం పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం రూ.16 కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్-- కమ్-- బ్రిడ్జి పనులను పరిశీలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మెరుగైన విద్య అందించడానికి 7 కోట్ల నిధులతో హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లో అదనపు గదులు నిర్మించడం జరుగుతుందని, ఇట్టి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా ఒక సంవత్సరంలోపు పూర్తి చేసి ఇవ్వాలని గుత్తందారులను మంత్రి ఆదేశించారు. అలాగే గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే మంత్రి ఒక్కొక్క అంగన్వాడీ కేంద్రానికు 20 లక్షలు చొప్పున మొత్తం 4 అంగన్వాడి సెంటర్లకు 80 లక్షలు మంజూరు చేసి మంచి నాణ్యతతో చుట్టూ ప్రహరీ గోడ, టాయిలెట్స్ తో ఆధునిక పద్ధతిలో అంగన్వాడి కేంద్రాలను నిర్మించాలని అన్నారు.

రూ.16 కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్--కమ్--బ్రిడ్జి పనులను



పరిశీలన చేసిన మంత్రి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేసి తుంగతుర్తి నియోజకవర్గానికి నీరు అందిస్తామని అలాగే సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ మాట్లాడుతూ రాబోవు రోజులలో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, స్త్రీ శక్తి భవనాలు పాఠశాలకు పక్క భవనాలు నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ,

సూర్యాపేట మార్కెట్ చైర్మన్ వేణా రెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్, డి సీసీ ప్రెసిడెంట్ గుడిపాటి నరసయ్య, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, గ్రామ సర్పంచ్ కిషన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమిలాల్ నాయక్, నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు, మండల కేంద్రంలో ఉన్న గ్రామ పంచాయతీల గ్రామ సర్పంచ్లు, ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత కలకలం లేగదూడ హతం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాంతాలను పరిశీలించారు. దీప్తి రేంజ్ అధికారి శంకర్, బీట్ అధికారి కృష్ణలు పరిశీలనలో చిరుత పాదముద్రలను గుర్తించారు. దీంతో బెంబర్ గ్రామ శివారులో చిరుత సంచారం ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. చిరుత సంచారం నిర్ధారణ కావడంతో బెంబర్‌తో పాటు సమీప గ్రామాల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లేందుకు జంకుతున్నారు. పశువులను సైతం బయటకు వదలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చిరుత కదలికలను గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



ముఖ్యంగా ఒంటరిగా పొలాల్లోకి లేదా అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని హెచ్చరించారు. చిరుత కనిపించినా దాని సమీపానికి వెళ్లకుండా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# వినాయక ఊరేగింపులో దళిత యువకుడిపై దాడి

**కత్తితో పొడిచి, గొంతు కోసిన ఘటనపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలి**

**బాధితుడికి మెరుగైన వైద్యం, కుటుంబానికి రక్షణ కల్పించాలి**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున**



మిర్యాలగూడ, అక్షిత న్యూస్ : మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో మంగళవారం రాత్రి వినాయక నిమజ్జన ఊరేగింపు సందర్భంగా దళిత యువకుడు పోతేపాక సాయి కుమార్‌పై దాడి జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు.

బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోతేపాక సాయి కుమార్‌ను నాగార్జున, నరసింహలు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితుడి వాంగ్మూలం ప్రకారం తండు వరుణ్, పండు వేణు, తండు వెంకన్న, తండు లింగయ్యతో పాటు మరికొందరు వ్యక్తులు దాడి చేసి కులం పేరుతో దూషిస్తూ కత్తితో ఎడమ పక్క భాగంలో పొడిచి, గొంతు కోసినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దళితులు, గిరిజనులపై దాడులు, కులం పేరుతో దూషణలు, బెదిరింపులు చోటుచేసుకోకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని నాగార్జున అన్నారు. కులవివక్ష, దాడులకు పాల్పడే వ్యక్తులను చట్టపరంగా కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకొని ఘటనపై ప్రత్యేకంగా దృష్టి సారించి సమగ్ర విచారణకు ఆదేశించాలని, నేరం చేసినట్లు దర్యాప్తులో తేలిన వారిని వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని నాగార్జున డిమాండ్ చేశారు.

ఘటనకు సంబంధించిన పరిస్థితులు, బాధితుడి వాంగ్మూలం, సాక్ష్యాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పూర్తిగా పరిశీలించి కేసు దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. నేరం నిర్ధారణకు అనుగుణంగా హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం వర్తించే నిబంధనలతో పాటు ఇతర చట్టాల కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడి కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు.

దాడి నేపథ్యంలో బాధితుడు సాయి కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి బెదిరింపు లేదా ఒత్తిళ్లు రాకుండా తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం, సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుక్కడం గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు.

ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకుని బాధితుడికి న్యాయం జరిగేలా, నిందితులపై చట్టపర చర్యలు వేగవంతం చేయాలని కెవిపిఎస్ నాయకులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఎల్ఎండి కాలనీ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు..

**పూజా కార్యక్రమానికి హాజరైన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్**



కరీంనగర్ అక్షిత బ్యూరో: తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామ పరిధిలోని ఎల్ఎండి కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలతో కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.నవరాత్రి వేడుకల్లో భాగంగా కాలనీలో సామూహిక కుంకుమార్చనలు, గణనాథునికి నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న ప్రసాద వితరణలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు.ప్రతిరోజూ సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు యువతను, చిన్నారులను ఎంతగానో అలరించాయి.

శివాజీ యూత్ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ, మహాత్మానగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మేయర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శివాజీ సేన యూత్ బాధ్యులు, బీజేవైఎం నాయకులు దుర్శేటి అజయ్, కుంట మల్ల ప్రేమ్ చాంద్, కూర శివారెడ్డి, అక్షయ్‌తో పాటు మహాత్మా నగర్ గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్‌గా రాథోడ్ రమేష్ బాధ్యతల స్వీకరణ





నిర్మల్, అక్షిత ప్రతినిధి : నిర్మల్ జిల్లా ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డీఆర్వో రాథోడ్ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు రాథోడ్ రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలోని వివిధ అంశాలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన కార్యక్రమాలపై అధికారులు ఆయనకు వివరాలు అందజేశారు.

కార్యక్రమంలో డీపీఆర్వో విష్ణువర్ధన్, సివిల్ సప్లై డీఎస్ఓ రాజేందర్, డీఎం సుధాకర్, ఏఓ ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ పి.మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ గురువారం మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాల్లో చేపడుతున్న భద్రత, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, ప్రజల రద్దీ నియంత్రణ తదితర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ సమీక్షించారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల బ్యారికేడ్లు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డూ రూ.1.36 లక్షలకు సొంతం

**చెంగిచెర్ల లారీస్ ఓనర్స్ అసోసియేషన్ తరపున వేలంలో పాల్గొన్న మచ్చ మణిశేఖర్ రెడ్డి**



హైదరాబాద్ అక్షిత ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణనాథుని లడ్డు వేలంలో చెంగిచెర్ల లారీస్ ఓనర్స్ అసోసియేషన్ తరపున మచ్చ మణిశేఖర్ రెడ్డి పాల్గొని లడ్డూను రూ.1,36,000 లకు వేలంలో సొంతం చేసుకున్నారు. గణనాథుని లడ్డూను వేలంలో దక్కించుకోవడం ఆనందంగా ఉందని మచ్చ మణిశేఖర్ రెడ్డి తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, భక్తులు మచ్చ మణిశేఖర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## కరీంనగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

**కొత్తపల్లి నిమజ్జనం పాయింట్‌ను ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్**



కరీంనగర్ అక్షిత బ్యూరో: నగరంలో గత తొమ్మిది రోజులుగా భక్తుల పూజలు, భజనలు, విశేష అభిషేకాలందుకున్న లంబోదరుడు గంగమ్మ ఒడికి చేరేందుకు సిద్ధమయ్యాడు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొత్తపల్లి వద్ద ఏర్పాటు చేసిన నూతన నిమజ్జనం పాయింట్ వద్ద విగ్రహాల నిమజ్జన ప్రక్రియ శోభాయమానంగా మొదలైంది. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. కొత్తపల్లి పాయింట్‌కు తరలివచ్చిన మొట్ట మొదటి వినాయక విగ్రహానికి మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేసి, క్రేన్ సహాయంతో విగ్రహాన్ని నిమజ్జనం చేసి, విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.

## రేషన్ డిలర్ల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా దొండ దుర్గయ్య, రఫీ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర రేషన్ డిలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు నాయకోటి రాజు అధ్వర్యం లో ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.గౌరవ అద్యక్షులుగా ఎల్లంపల్లి యాదగిరి జిల్లా అద్యక్షులు గా దొండ దుర్గయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గా సయ్యద్ రఫీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ జానీమియా కోశాధికారి గా గుమ్మడిపల్లి సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 21 మండలాల నుండి అద్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులు హజరై ఏకగ్రీవంగా నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటి రేషన్ డీలర్లకు గౌరవ వేతనం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెట్టడానీకి కట్టుబడి ఐక్యంకంగా పనిచేస్తామని తెలిపారు.

## 51 అడుగుల మట్టి వినాయకుడిని దర్శించుకున్న హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిలి



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ ఎల్లమ్మ బజార్‌లో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన 51 అడుగుల భారీ మట్టి వినాయక మండపాన్ని హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించారు. ఉత్సవ నిర్వాహకులు సంజీవ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను చాటేలా ఇంతటి భారీ మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. లంబోదరుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఇనగాల ఆకాంక్షించారు.

## అర్హులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



**లోకేశ్వరం, సెప్టెంబర్ 23 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని నగర్ గ్రామంలో బుధవారం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వయంగా కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం బాచన్న, ఉపసర్పంచ్ వడ్ల శాంతికుమార్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, జీపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు. వీరితో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోవడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు...

# ఈదులగూడ, గూడూరు అంగన్వాడీల్లో ఎఎంసి కమిటీలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ పి.వేణుగోపాల్ రావు షెడ్యూల్ ప్రకారం మన అంగన్వాడీ - మన బాధ్యత అనే థీమ్ ఆదేశానుసారం బుధవారం ఇస్లాంపుర సెక్టార్ పరిధిలో ఈదులగూడ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమంలో ఎఎల్ఎంఎస్సి కమిటీని ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, 3-6 సంవత్సరాల పిల్లల తల్లుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. ప్రదర్శన స్టాల్ ల ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాల ప్రాముఖ్యతను సూపర్వైజర్ కె.నాగమణి, నజీమా






బేగం మహమ్మద్, ఇస్లాంపుర సెక్టార్ ఈదులగూడ అంగన్వాడీ, ఆలగడప సెక్టార్ గూడూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం ప్రతిజ్ఞ టీచర్లు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గ్రామంలోని పెద్దలు, కిశోర బాలికలు యువజన సభ్యులు అందరీ చేత చేయించారు. ప్రదర్శన స్టాల్ ల ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాల ప్రాముఖ్యతను సూపర్వైజర్లు కె.నాగమణి, నజీమా బేగం మహమ్మద్ వివరించారు. అదేవిధంగా ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం మరియు ఆహార వైవిధ్యాన్ని తల్లులకు తెలియపరచడం అయినది . అదేవిధంగా ధాన్యాలు చిరుధాన్యాలు వాటి విశిష్టత గురించి, వాటిని తినడం వల్ల కలిగే ఉపయోగాల గురించి తెలిపారు. టిహెచ్ఆర్ వంటకాలు, హెచ్సిఎం మెనూ, స్థానికంగా లభించినా ఆహార పదార్థాలతో తయారు చేసే ప్రాంతీయ వంటకాలను ప్రదర్శించారు. పసుపు నారింజ రంగు కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు, వంట నూనెల ప్రాముఖ్యత వాటితో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులకు కలిగే లాభాలు వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రీ-స్కూల్, ఇసిసిఇ కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి, ఎం.లలితమ్మ, చిమట రామానూజమ్మ, జి. రజిత, కిష్టమ్మ, వనజ, లక్ష్మి హెల్పర్లు వసియాబేగం, జి. లక్ష్మి, ఎంపార్వతమ్మ, వి.లక్ష్మి, వెంకటమ్మ, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు, తల్లులు, పెద్దలు పాల్గొన్నారు

## గ్యాస్ సిలెండర్ బుక్ చేస్తున్నారా..?

### ఈ- కేవైసీ లేకుంటే రాయితీ సిలిండర్ కట్

### అక్టోబర్ నుంచి అమలు



**ఇచ్చోడ అక్షిత న్యూస్:** రాయితీపై గృహావసర వంట గ్యాస్ సిలిండర్లు పొందే వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక నిబంధన తీసుకొచ్చింది. అక్టోబర్ 1వ నుంచి ఈ-కేవైసీ పూర్తి చేసిన వారికి మాత్రమే రాయి తీపై వంటగ్యాస్ సిలిండర్లు అందనున్నాయి.

ఈ-కేవైసీ పూర్తి చేయని వారికి రాయితీ సిలిండర్ అందించబోమని కేంద్ర పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది.

అర్హత కలిగిన లబ్ధిదారులకే ప్రభుత్వ రాయితీ ప్రయో జనం అందేలా చూడటంతో పాటు, గృహావసరాల కోసం ఇచ్చే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు మళ్ల కుండా నిరోధించేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తు న్నట్లు మంత్రిత్వశాఖ తెలిపింది. అలాగే నకిలీ లేదా అనర్హమైన గ్యాస్ కనెక్షన్లను గుర్తించి తొలగించేందుకు ఈ-కేవైసీ ప్రక్రియ ఉపయోగపడుతుందని పేర్కొంది.

ఇప్పటికే ఈ-కేవైసీ పూర్తి చేసిన వినియోగదారులు మళ్లీ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం లేదని, వారికి సాధారణంగానే రాయితీపై గృహావసర వంట గ్యాస్ సిలిండర్లు అందుతాయని అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఇప్పటి వరకు ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులు ముందుగా ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధ్రువీకరణను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రాయితీ సిలిండర్ పొందే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా ఇప్పటికే 89.9 శాతం మంది గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేశారని, అక్టోబర్ 1వ తేదీ లోపు మిగిలిన వారు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని కేంద్రం సూచించింది. ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వ రాయితీ పథకాలలో పారదర్శకత పెంచడం, అర్హులైన కుటుంబాలకు మాత్రమే ప్రయో జనం అందించడం, గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగా న్ని అరికట్టడం లక్ష్యంగా కేంద్రం పెట్టుకుంది.

**ఈ-కేవైసీ ఎక్కడ చేయాలి..**

డెలివరీ సిబ్బంది వద్ద ఉండే మొబైల్ యాప్ ద్వారా వేలిముద్ర/ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా ఈ-కేవైసీ చేస్తారు. గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి ప్రక్రియ పూర్తి చేసు కోవచ్చు. వినియోగదారులు ఇంటినుంచీ మొబైల్ యాప్ ద్వారా ఈ-కేవైసీ చేసుకోవచ్చు. ఇండేన్ గ్యాస్ వినియోగదారులైతే ఇండియన్ ఆయిల్ వన్, భారత్ గ్యాస్ వినియోగదారులైతే హలో బీపీసీఎల్, హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులైతే హెచ్‌పీ పేయాప్ ద్వారా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తిచేసుకోవచ్చు.

## ఆయుష్ మెగా వైద్య శిబిరం విజయవంతం

### ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. బుధవారం స్థానిక రామ్ నగర్ లోని ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆయుర్వేద,హోమియో, యునాని వైద్యులను తమ మందుల పనితీరుపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 500 కు పైగా ఆయుర్వేద, హోమియో,యునాని వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుష్ ఆసుపత్రి ఆవరణలో సంబంధిత వైద్యులు ఆయుర్వేద ఔషధమొక్కలు నాటారు. ఈ మెగా వైద్య శిబిరంలో ఆయుష్ కరీంనగర్ జిల్లా నిర్వహణ అధికారి డాక్టర్ శేఖర్ ఆయుర్వేద,యునాని సీనియర్ వైద్యాధికారులు డాక్టర్ జంగయ్య,డాక్టర్ షఫిక్ అహ్మద్ కరీంనగర్ జిల్లా ఆయుష్ డిపిఎం ప్రవీణ్ కుమార్,ఆయుర్వేద వైద్యులు నీరజ,వెంకటేశ్వర్లు హోమియో వైద్యురాలు డాక్టర్ సంధ్య, నేచురోపతి వైద్యురాలు డాక్టర్ రజిత,యునాని వైద్యులు అప్సానా, నౌశుభఅంజుమ్ ఫార్మసిస్టులు రాజేశ్వర్,మునీర్, విజయేందర్,విద్యాసాగర్, శ్రీ హర్ష, పావని,సునీత,గీతాంజలి, యోగ శిక్షకులు రాజమౌళి, రామకృష్ణ,అంజిబాబు, ప్రశాంత్, శ్యామల, మౌనిక, అక్షయ, సుప్రజ

# రైతు పండించిన పంటకు తగిన ధర రావాలి

**రైతు కష్టానికి గౌరవం దక్కేలా వ్యవసాయ మార్కెట్ వ్యవస్థలో మార్పులు అవసరం**

**భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ శ్రీసన్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** రైతు పంట పండిస్తేనే సమాజంలోని ప్రతి కుటుంబానికి ఆహారం అందుతుందని, రైతు కష్టాన్ని కేవలం పంట పండించే శ్రమగా కాకుండా దేశ ఆహార భద్రతకు పునాదిగా గుర్తించాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ శ్రీసన్ అన్నారు.

ఎంత డబ్బు ఉన్నా, ఎంత సంపద ఉన్నా, రైతు పంట పండించకపోతే మన కడుపు నిండదని ఆయన అన్నారు. ఒక రైతు పంట పండించడానికి విత్తనం వేసిన రోజు నుంచి పంట చేతికి వచ్చే వరకు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటాడని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, నీటి సమస్యలు, సాగు ఖర్చులు, కూలీల ఖర్చులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు వంటి అనేక అంశాలు రైతుపై ఆర్థిక భారాన్ని పెంచుతున్నాయని అన్నారు.

రైతు ఇన్ని కష్టాలు పడి పంట పండించిన తర్వాత, ఆ పంటను అమ్మే సమయంలో తన శ్రమకు తగిన ధర వస్తుందా లేదా అనే ఆందోళన కూడా ఎదుర్కొంటున్నారని బండి శ్రీనివాస్ శ్రీసన్ అన్నారు. రైతు పంట పండించాలి... కానీ ఆ పంటకు తగిన ధర కూడా రైతుకే దక్కాలి అని ఆయన స్పష్టం చేశారు.రైతు పంటను అమ్మే సమయంలో మార్కెట్‌లో ధర ఎంత ఉందో, ఏ మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందో, తన పంటను ఎవరికి అమ్మితే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందో రైతుకు సులభంగా తెలిసే విధంగా మార్కెట్ సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుకు సరైన సమాచారం లేకపోతే అతని బేరసారాల శక్తి తగ్గిపోతుందని, అందువల్ల రైతుకు మార్కెట్‌పై అవగాహన మరియు సరైన సమాచారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

రైతు పంటను పండించిన వెంటనే తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రాకుండా గ్రామీణ ప్రాంతాల్లో తగినన్ని నిల్వ గోదాములు, శీతల నిల్వ కేంద్రాలు, రవాణా సదుపాయాలు మరియు మార్కెట్ సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. పంటను కొంతకాలం నిల్వ చేసుకునే అవకాశం రైతుకు ఉంటే, మార్కెట్ పరిస్థితులను బట్టి తగిన సమయంలో విక్రయించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

రైతులు ఒంటరిగా కాకుండా కలిసి తమ పంటను మార్కెట్‌లో విక్రయించే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సహకార సంఘాలు మరియు ఇతర రైతు ఆధారిత సంస్థలను బలోపేతం చేయాలని బండి శ్రీనివాస్ శ్రీ సన్ అన్నారు. రైతులు కలిసికట్టుగా మార్కెట్‌లోకి వెళ్లినప్పుడు వారి బేరసారాల శక్తి పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రైతు పంటకు ధర నిర్ణయించే విషయంలో రైతు ప్రయోజనాలు కూడా కేంద్రంగా ఉండే విధంగా వ్యవసాయ మార్కెటింగ్ విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రైతు పండించిన పంట చివరకు వినియోగదారుడి చేతికి చేరే వరకు జరిగే ప్రతి దశలో రైతుకు, వినియోగదారుడికి న్యాయం జరిగేలా పారదర్శకమైన వ్యవస్థ ఉండాలని తెలిపారు.

"రైతు కేవలం పంట పండించే వ్యక్తి కాదు. మన ఆహారానికి ఆధారం. రైతు కష్టానికి తగిన విలువ రావాలి. రైతు పండించిన పంటకు సరైన ధర లభిస్తే రైతు కుటుంబం బలపడుతుంది; రైతు కుటుంబం బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని బండి శ్రీనివాస్ శ్రీ సన్ అన్నారు.

రైతు సంక్షేమం అంటే కేవలం ప్రభుత్వ సహాయం లేదా పథకాలతో మాత్రమే పరిమితం కాకూడదని, రైతు తన పంటను స్వేచ్ఛగా, పారదర్శకంగా, తగిన ధరకు విక్రయించుకునే పరిస్థితిని కూడా కల్పించాలని ఆయన అన్నారు. రైతుకు పంట ధరపై సరైన సమాచారం, మార్కెట్‌కు చేరుకునే అవకాశం, నిల్వ సదుపాయం, రవాణా సౌకర్యం మరియు బలమైన బేరసారాల శక్తి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

రైతు పంటకు తగిన ధర రావడం వల్ల రైతు మాత్రమే కాకుండా మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని ఆయన అన్నారు. రైతు ఆదాయం పెరిగితే గ్రామాల్లో వ్యాపారం, ఉపాధి, విద్య, కుటుంబ సంక్షేమం వంటి అనేక రంగాలు బలపడే అవకాశం ఉంటుందని తెలిపారు.

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, రైతు ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, పంట నిల్వ మరియు ప్రాసెసింగ్ సదుపాయాలను పెంచడం, రైతుకు మార్కెట్ ధరలపై ముందస్తు సమాచారం అందించడం వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

"రైతు పంట పండించడమే కాదు... తన శ్రమకు తగిన విలువను పొందే హక్కు కూడా రైతుకే ఉండాలి. రైతు కష్టాన్ని గుర్తించే వ్యవస్థ కావాలి. రైతు నష్టపోతే దేశ ఆహార వ్యవస్థపై ప్రభావం పడుతుంది. అందుకే రైతు సమస్యను కేవలం రైతు సమస్యగా కాకుండా దేశ సమస్యగా చూడాలి" అని బండి శ్రీనివాస్ శ్రీ సన్ అన్నారు.

## గణేష్ ఉత్సవాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ గణేష్ మండపాలను దర్శించి ప్రత్యే పూజలు నిర్వహించారు. పట్టణంలోని జవహర్ నగర్ సింగరేణి కోటర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథునికి పూజలు చేశారు.అనంతరం గాంధీనగర్ లో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కూసంపూడి మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకుని ఆశీస్సులతో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి**



**ఖమ్మం /అక్షిత బ్యూరో:** సెప్టెంబర్ 26 న వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు సెప్టెంబర్ 26న ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసీ అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 24 నుండి 26 వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు చివరి అవకాశం

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రవిబాబు**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** 2026–27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మొదటి సంవత్సరం చేరాలనుకునే విద్యార్థులకు రాష్ట్ర ఇంటర్ బోర్డు ఈ నెల 24 నుండి 26 వరకు చివరి అవకాశాన్ని కల్పించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు అడ్మిషన్ల ప్రక్రియ ముగియనుండటంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 15 కోట్ల నిధులు కేటాయించాలి

**మంత్రి ఉత్తమ్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సామేల్‌కు మున్సిపల్ చైర్మన్ రఘునందన్ రెడ్డి వినతి**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి పట్టణ మున్సిపాలిటీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు, పట్టణంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం సుమారు రూ. 15 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకపల్లి రఘునందన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎమోజు గోవిందమ్మ రవీందర్ చారి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కలిసి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్‌ను కలిసి విడివిడిగా వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎంతో కాలంగా ఇబ్బందికరంగా మారిన నందాపురం – తిరుమలగిరి, మాలిపురం – తిరుమలగిరి, నెల్లిబండ తండా – తిరుమలగిరి ప్రధాన రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ రోడ్ల విస్తరణ, మరమ్మతుల వల్ల వేలాది మంది ప్రయాణికులకు, స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగుతాయని వివరించారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు.. తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, ప్రభుత్వ నిధుల మంజూరుకు కృషి చేస్తామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు ,పనికేరి లక్ష్మీయాదగిరి , జక్కుల రమేష్ , కరుపోతుల సోమలక్ష్మి నరేష్ , బత్తుల శకుంతలఅమ్మ , భూక్యా యాకూబ్ నాయక్ , కందకూరి గీత బాబు , సంకేపల్లి జ్యోతి నరోత్తమ రెడ్డి , పత్తేపురం త్రిశూల్, కో ఆప్షన్ మెంబర్లు

ఎండీ పాషా , మోదెపు పద్మ వీరన్న , ఎండి జక్కియా జావేద్ , దేశ్య నాయక్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోడపు సురేందర్ , మధు, నాని శ్రీనివాస్,బత్తుల శ్రీధర్,సుమన్ , కిషోర్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల డెత్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలి

### రామన్నపేట కోర్టులో న్యాయవాదుల నిరసన



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు న్యాయవాదుల సంక్షేమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. మజీద్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదులకు ప్రస్తుతం అమలులో ఉన్న డెత్ బెనిఫిట్‌ను రూ. 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదులకు రూ. 5 లక్షల వైద్య సహాయం అందించాలని, జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదు సంవత్సరాల పాటు నెలకు రూ. 10,000 స్టైపెండ్ అందించాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, నోముల స్వామి, తాటిపాముల కిరణ్ కుమార్, శంకర్, అంకం నరేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 30 వ తేదీన జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే బుధవారం రోజున పోలీస్ అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా, ఇతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పార్కింగ్ కోసం ప్రదేశాలను పరిశీలించి,భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. వివిఐపీ, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ శ్రీనివాస్,ఆర్ ఐ డిఈ శాంతయ్య, ఎస్.ఐ లు గణేష్, నాగరాజు, రాజు, సిబ్బంది ఉన్నారు.

## అప్పాయి పల్లి గ్రామంలో ఉచిత కంటి నేత్ర శిబిరం

### గ్రామ సర్పంచి విజయ



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ తుడుకుర్తి ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం అప్పాయి పల్లి గ్రామ సర్పంచ్ విజయకృష్ణ అధ్యక్షతన స్థానిక శాసన సభ్యులు వంశీకృష్ణ ఆదేశాల మేరకు నిరుపేద లకు ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించడం జరిగింది .ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య .వార్డ్ సభ్యులు నరేశ్వర్వతలు బేక్కం నరేశ్ ,చందర్ ,మొగిలి నిరంజన్, శేఖర్ ,బాబురావు ,భాస్కర్ ,కంటి వైద్యులు శ్రీదేవి ,కొత్తపల్లి రాజు, గ్రామస్తులు ఈ శిబిరం లో పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలి



### డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని జిల్లాల్లో అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం వ్యవసాయ శాఖ కార్యదర్శి, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో హైదరాబాదు నుంచి వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ (ఫార్మర్ ఐడీ నమోదు) ప్రక్రియలపై ఇతర ఉన్నతాధికారులతో కలిసి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. తగినన్ని లారీలు, టార్పాలిన్ లు, గన్నీ సంచులు, హమాలీలు, సామాగ్రి సమకూర్చుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయించిన ఏడు రకాల సన్న వరి వడ్లు పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తామన్నారు. రికార్డుల ప్రకారం 10 లక్షల 50 వేలకు పైగా రైతులు దాదాపు 34 లక్షల 84 వేల ఎకరాల్లో సన్న వరి రకాలు సాగు చేశారని అన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ ద్వారా రైతులకు వ్యవసాయ సంబంధిత అనేక అంశాల్లో ఉపయోగాలు ఉంటాయన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహణలో గ్రామీణ స్థాయిలో స్థానికంగా వ్యవసాయ అంశాలపై అవగాహన ఉన్న వారిని వాలంటీర్లుగా నియమించుకోవాలని పేర్కొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వేల వివరాలను జిల్లాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్ పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వివరాలను సమీక్షించారు. మిగిలిన రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీసీలో జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, వ్యవసాయ అధికారి సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో ఎస్‌టియు 80 సంవత్సరాల

# వైభవోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

### నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాలలో ఎస్ టి యు 80 సంవత్సరాల వైభవోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎజాజ్ అహ్మద్, జిల్లా కౌన్సిలర్ అరవింద్, శేఖర్ గార్లతో కలిసి లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం చే పోస్టరు ఆవిష్కరించారు. అనంతరం లింగాల ఎం ఆర్ సి యందు ఎంఈఓ బషీర్ అహ్మద్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన అంబటి పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ మరియు ఉపాధ్యాయ బృందంను ఆహ్వానిస్తూ లిఎస్ టి యు ఏర్పడి 80 సంవత్సరాలు అయిన సందర్భంగా వైభవోత్సవం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 27 వ, తేదీ సెప్టెంబర్ ఆదివారం రోజున హైదరాబాద్ నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ యందు జరుగు సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారు మరియు గౌరవ మంత్రులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరినారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల ఉదాసీన వైఖరి అవలంబిస్తూ, పి ఆర్ సి ప్రకటించకుండా పెండింగ్ ఆరు డిఏ లు విడుదల చేయకుండా పూర్తిస్థాయిలో హెల్త్ కార్డ్స్ ఇవ్వకుండా వాయిదా విధానాలతో ఇబ్బందులకు గురి చేయడం సరకాదు అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు పిఆర్సి, ఐదు డిఏల మంజూరు, సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డ్స్ అమలు, పెండింగ్ బిల్లుల వంటి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ప్రభుత్వంతో జరుగు చర్చలు ఫలప్రదం కావాలని ఎస్ టి యు కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో
# గంగకు చేరిన గణ నాథుడు..

**గణపతి బొప్పా మోరియా నినాదాలతో దద్దరిల్లిన కోదాడ...**

**కోలాటాలతో , డ్యాన్స్‌లతో మహిళల సందడి....**

**రంగులు చల్లుకుంటూ యువత కేరింతలు....**

**బాణాసంచా మోతలతో హోరెత్తిన ప్రధాన వీధులు...**

**భక్తులకు మంచినీరు అందించి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ముస్లిం సోదరులు.....**

**భారీ ఊరేగింపులతో పెద్ద చెరువుకు చేరిన గణనాథులు..**

**ప్రశాంతంగా నిమజ్జనం... పోలీసుల గట్టి బందోబస్తు...**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణం బుధవారం గణేష్ నిమజ్జనం లో భాగంగా జరిగిన ఊరే గుంపులో గణపతి బొప్పా మోరియా నినాదాలతో కోదాడ పట్టణం దద్దరిల్లింది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో వివిధ గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భారీ ఊరేగింపులు నిర్వహించగా, గణనాథుల దర్శనానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై గణపయ్య విగ్రహాలను ప్రతిష్ఠించి, డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, డీజే సంగీతాల నడుమ ఊరేగింపులు సాగాయి. తీన్మార్ డప్పుల దరువులకు యువత ఉత్సాహంగా స్టెప్పులు వేస్తూ సందడి చేయగా, మహిళలు కోలాటాలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. యువత, చిన్నారులు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ నిమజ్జన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు భక్తులు ప్రత్యేక దుస్తులు ధరించి గణనాథుడి ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలుచోట్ల బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకోవడంతో పట్టణ ప్రధాన వీధులు సందడిగా మారాయి. మేళగాళ్లు, డప్పు బృందాలు, మైక్ సౌండ్ సిస్టమ్‌లకు భారీగా డిమాండ్ కనిపించింది. వివిధ గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలివెళ్లే భక్తులకు మంచినీరు, ప్రసాదం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కోదాడకు చెందిన ముస్లిం సోదరులు నిమజ్జనానికి తరలివెళ్తున్న హిందూ భక్తులకు మంచినీరు అందించి మత సామరస్యాన్ని చాటుకున్నారు. పరస్పర సహకారం, సోదరభావంతో నిమజ్జన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పలుచోట్ల పోటాపోటీగా పులి హోరా ప్రదర్శనలు నిర్వహించడంతో యువత, భక్తుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. గణపతి లడ్డూ ప్రసాదాల పంపిణీ కూడా విస్తృతంగా చేపట్టారు. భక్తులు లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించి గణనాథుడి ఆశీస్సులు పొందారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో గణపయ్యలను కోదాడ పెద్దచెరువు వద్ద నిమజ్జనం కోసం తరలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేష్ విగ్రహాల కోసం కోదాడ మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో పెద్దచెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలంకరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన ప్రదేశంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారు. నిమజ్జన కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల నాయకులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులకు భోజన వసతి కల్పించారు. గణనాథుల ఊరేగింపులు, భక్తుల జయజయధ్వానాలు, డప్పుల దరువులు, మేళతాళాల మధ్య సాగి చివరకు పెద్దచెరువు నిమజ్జన ఘాట్‌కు చేరుకున్నాయి. భక్తులు గణపయ్యకు చివరి పూజలు నిర్వహించి, కన్నుల పండువగా వీడ్కోలు పలికారు. అనంతరం గణనాథులను భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడికి చేర్చారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం పూర్తవడంతో నిర్వాహకులు, పోలీసులు, మున్సిపల్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భక్తుల ఐక్యత, పరస్పర సహకారం, మత సామరస్యం, శాంతియుత వాతావరణంలో జరిగిన నిమజ్జన వేడుకలు కోదాడలో పండుగ వైభవాన్ని చాటిచెప్పాయి.

# పేదల వైద్యానికి సిఎంఆర్‌ఎఫ్ అండ

**161 మంది లబ్ధిదారులకు రూ.44.15 లక్షల ఆర్థిక సాయం**



**భీమ్‌గల్, అక్షిత న్యూస్‌లి :** అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందని భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

భీంగల్ మండలంలోని వివిధ గ్రామాలు, భీంగల్ పట్టణానికి చెందిన మొత్తం 161 మంది లబ్ధిదారులకు రూ.44.15 లక్షల మేర ఆర్థిక సహాయం మంజూరైనట్లు మల్లెల లక్ష్మణ్ వెల్లడించారు. ఆసుపత్రి చికిత్సకు అయ్యే ఖర్చులను భరించలేని పేద కుటుంబాలకు ఈ సహాయం కొంత ఆర్థిక ఊరట కల్పిస్తుందని తెలిపారు.

లబ్ధిదారుల వివరాల ప్రకారం భీంగల్ టౌన్‌లో 30 మందికి రూ.9,48,500, పూరాణిపేట్‌లో 12 మందికి రూ.2,95,000, బెజ్జోరాలో 8 మందికి రూ.2,03,000, బాచన్‌పల్లిలో 4 మందికి రూ.68,000, ముచ్కూర్‌లో 14 మందికి రూ.3,55,500, లింగాపూర్‌లో ఇద్దరికి రూ.50,000, పిప్రిలో ఏడుగురికి రూ.2,10,000, పల్లికొండలో ఏడుగురికి రూ.2,21,000 మంజూరైనట్లు తెలిపారు.

చేంగల్‌లో 19 మందికి రూ.3,95,500, సికింద్రాపూర్‌లో ఐదుగురికి రూ.1,41,500, బాబాపూర్‌లో ముగ్గురికి రూ.86,000, కుప్కల్‌లో ఆరుగురికి రూ.2,18,500, జాగీర్యాల్‌లో నలుగురికి రూ.1,09,000, బాబానగర్‌లో ముగ్గురికి రూ.60,000, మెండోరలో 11 మందికి రూ.2,73,000, కారేపల్లిలో ఇద్దరికి రూ.33,000, తాళ్లపల్లిలో ఒకరికి రూ.38,500, రహత్‌నగర్‌లో నలుగురికి రూ.80,500, రూప్లా తండాలో ఒకరికి రూ.18,000, బడా భీంగల్‌లో 10 మందికి రూ.3,61,000, గోన్‌గొప్పులలో ఎనిమిది మందికి రూ.2,50,000 ఆర్థిక సహాయం అందినట్లు వివరించారు.

నిరుపేద కుటుంబాలు తీవ్రమైన అనారోగ్య సమయంలో ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వ సహాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మల్లెల లక్ష్మణ్ సూచించారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం అందేలా స్థానికంగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# న్యాయవాదుల డెత్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలి

**చౌటుప్పల్ కోర్టులో న్యాయవాదుల నిరసన..**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు న్యాయవాదుల సంక్షేమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చౌటుప్పల్ కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ.ఐ లు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు ప్రస్తుతం అమలులో ఉన్న డెత్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదులకు రూ.5 లక్షల వైద్య సహాయం అందించాలని, జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదు సంవత్సరాల పాటు నెలకు రూ.10,000 స్టైపెండ్ అందించాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, మాజీ భారసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, చామట్ల జంగయ్య, పాల పరమేష్, పిల్లలమర్రి కిరణ్, అయితగోని శ్రీకాంత్, నవీన్, మధుసూదన్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నల్లవెల్లి గ్రామంలో పశువుల ఆరోగ్య గర్భకోశ చికిత్స శిబిరం

**పశు వైద్య అధికారి డాక్టర్ టీ కల్పన**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్కర్నూల్ మండలంలోని నల్లవెల్లి గ్రామంలో బుధవారం పశు వైద్య అధికారి డాక్టర్ టీ కల్పన ఆధ్వర్యంలో పశు ఆరోగ్య గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేసి, గర్భకోశ వ్యాధులు రాకుండా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో 42 గేదెలకు ,10 తెల్ల పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. 24 దూడలకు న మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో విబిజి రాంజీ పథకం ద్వారా ఆవులకు గేదెలకు, పందులకు, కోళ్లకు షెడ్ గురించి, అజోల్లా గురించి,కెసిసి ద్వారా బ్యాంక్ నుండి రుణాల గురించి రైతులకు డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటస్వామి,ఉప సర్పంచ్ రామ చంద్ర రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి , ఫీల్డ్ అసిస్టెంట్ కవిత,పశు వైద్య సిబ్బంది వనజ, సతీష్,కురుమూర్తి , రైతులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు..



**హఫీజ్‌పేట్ అక్షిత ప్రతినిధి:** పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ కవిత అన్నారు. జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఆదిత్యనగర్ సెక్టార్ పరిధిలోని ప్రేమ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోషకాహారంతో తయారు చేసిన 21 రకాల వంటకాలను ప్రదర్శించి, వాటి ప్రయోజనాలను తల్లులకు వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లోకకుమారి, అంగన్‌వాడీ టీచర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక చేయూత అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన చాట్ల పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.నాగిళ్ల సర్పంచ్ పాలకూర్ల సంతోష రాజు గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు 5,000/-వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సురమల సత్తయ్య,బండ నరసింహ,నాగిళ్ల మహేష్, పల్లెటూరు చంద్రయ్య,నేమురి యాదయ్య, వార్డు సభ్యులు చాట్ల లక్ష్మి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## 32 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలో సుమారు 32 లక్షలతో పలు అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ శ్రీదేవి రమేష్, కమిషనర్ కృష్ణారెడ్డి కౌన్సిలర్ల తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని శ్రీరంగవరం లో హైమాస్ట్ లైట్ల కు 2 లక్షలు, శ్రీరంగవరం లోని 17వ వార్డు లో సీసీ రోడ్డు, నీటి పైపులైన్ కు 10 లక్షలు, 15వ వార్డు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రహరీగోడ నిర్మాణానికి 10 లక్షలు, 20వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు 10 లక్షలు వెచ్చించారు. సుమారు 32 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ రజిత దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఓం ప్రకాష్, వరలక్ష్మి సురేందర్, నరసింహ, శారద రాజు, మహేశ్వరి రాజేష్, కుమార్, సద్ధి సురేష్ రెడ్డి, భాస్కర్, నిషిత బుచ్చిరెడ్డి, అర్చన వచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని రాయవరం గ్రామం ఎదుల సురంజీగౌడ్ తండ్రి ఇదన్న వ్యవసాయం పొలంలో ఉన్నా ట్రాన్స్ ఫారం మేతకు పోయి ట్రాన్స్ఫరం క్రిందికి ఉన్నందున ఆవుకు షాట్ సర్క్యూట్ తగిలి చనిపోవడం జరిగినది కావున ఆవు విలువ అందదా 1,00000రూపాయల విలువ చేయును ప్రభుత్వం నుండి ఆర్ధికసహాయం చేయగలరని కరెంటు డిపార్టుమెంటు ఏఈ ని కోరడం జరిగినది

# ఉపాధ్యాయురాలిగా మారిన సర్పంచ్‌కు ఎమ్మెల్యే మందుల సామేలు సన్మానం

### విద్యార్థుల భవిష్యత్తు కోసం చొరవ చూపడం అభినందనీయం

### తిరుమలగిరి మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన సన్మానం



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం మర్రికుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పాఠశాల బయట తిరుగుతుండటాన్ని గమనించి, వారికి స్వయంగా విద్యాబోధన చేసిన గ్రామ సర్పంచ్ బానోతు రోజాలక్ష్మణ్ నాయక్ ను స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మందుల సామేలు శాలువాతో ఘనంగా సన్మానించారు. 'అక్షిత' దినపత్రికలో వచ్చిన కథనం ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, సర్పంచ్ బాధ్యతాయుతమైన చొరవను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల పిల్లల చదువు పాడవకూడదనే ఉద్దేశంతో, ఒక గ్రామ ప్రథమ పౌరురాలిగా సర్పంచ్ రోజా లక్ష్మణ్ నాయక్ స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడం ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. జిల్లా కలెక్టర్, అధికారుల తో మాట్లాడి పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండే విధంగా, పాఠశాల గ్రామ అభివృద్ధికి సహకారిస్తానాని మాట ఇస్తూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి బాధ్యతాయుతమైన పనుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న గారు ,జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మీ లాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, కౌన్సిలర్లు తిరుమణి యాదగిరి, కవిత వెంకటరెడ్డి, బత్తుల శ్రీనివాస్, కందుకూరి లక్ష్మయ్య, పత్తేపురం సుధాకర్, మాజీ కౌన్సిలర్ భాస్కర్ నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు ధరావతు రామోజీ, గుగులోతు ప్రేమ్ ప్రసాద్, ధరావతు చిరంజీవి, ధరావతు సుజాత రాజశేఖర్, భూక్య బిచ్చు నాయక్, లావుడియా శ్రీలత బాలాజీ నాయక్, ఉపసర్పంచ్ సంధ్యశ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, ముఖ్య కార్యకర్తలు మరియు ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ సమస్యలపై కమిషనర్‌కి ఉద్యోగ సంఘాల వినతి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయగా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన పిదప ఈ క్రింద తెలిపిన వాటిపై హామీ ఇచ్చారు. ప్రణాళికా బద్ధంగా మంత్రి శ్రీనివాస రెడ్డి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని తెలిపారు.పారిశుధ్య పనులు రోజు విడిచి రోజు చేయిస్తానని కుక్కల బెడదను నివారించుటకు కాంట్రాక్టర్ కి అప్పగిస్తున్నామని పందులను కూడా విహరించకుండా చూస్తామని తెలిపారు. గతంలో ఉన్న మిషన్ భగీరథ పైపులను మరమ్మత్తు చేయించి పైపులు ఉన్నచోట నీటిని అందించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎదులాపురం చెరువును నింపి మంచినీళ్లు అందిస్తున్నామని తెలిపారు.రైతు బజార్ కి త్వరలో నిర్మాణం చేపడతామన్నారు. 9 చోట్ల పార్కులను ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ క్రాస్ రోడ్ నుండి కోదాడ క్రాస్ రోడ్ వరకు డివైడర్ ని ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ కొరకు టెండర్లు వేయడం పూర్తి అయిందని తెలిపారు. సీసీ రోడ్లు డ్రైనేజీలకు సంబంధించి పాత కాంట్రాక్టర్లను తొలగించి కొత్తగా టెండర్లను ఆహ్వానించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేయటం జరిగింది. దసరా సెలవులలో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు విజయ్ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ఉడుగు వెంకటేశ్వరరావు శోభన్ బాబు రాములు నాయక్ మల్లయ్య సాయిబాబా దేవయ్య పుల్లయ్య వెంగళరావు వీరన్న లచ్చు నాయక్ లింగయ్య కేశయ నాయక్ పి వెంకటేశ్వరరావు వెంకటరమణ వెంకటరెడ్డి వెంకట్ రాములు మల్లికార్జున్ అమృ రమేష్ శ్రీనివాస్ ఉస్మాన్ అలీ రామ్మూర్తి శివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

### ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం నిర్వహణ




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 23 బుధవారం నాడు ప్రభుత్వ ఆయుర్వేద హోమియో యునాని వైద్యశాలల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు బిపి షుగర్ కీళ్ల నొప్పులు వాత రోగాలు తదితర ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరానికి దాదాపు 436 మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. డి రామారావు మాట్లాడుతూ ప్రజలు ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ యోగా ను దైనందిన జీవితంలో ఒక ముఖ్య భాగం చేసుకోవాలని సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యులు డా. కె పద్మావతి (సీనియర్ మెడికల్ ఆఫీసర్ నోడల్ ఆఫీసర్), డా. వై. ఉపేందర్ (సీనియర్ మెడికల్ ఆఫీసర్, డిప్యూటీ నోడల్ ఆఫీసర్) డా. బి సుధాకర్ (మెడికల్ ఆఫీసర్,డిప్యూటీ నోడల్ ఆఫీసర్), డిపిఎం బాబూనాయక్ తో పాటు ఇతర వైద్యులు వైద్య సిబ్బంది యోగా ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.